# వాహిని

తెలుగు అసోసియేషన్ సిడ్నీ

సంపుటి 20 సంచిక 85 నవంబర్ 2015

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



## Vahini

Newsletter of Telugu Association Inc., Sydney published in

***Telugu***,

The second largest language spoken in India

## విషయ సూచిక


తొలిపలుకు – వాహిని ఎడిటర్ ........................................................................................ 3

సెక్రెటరీ రిపోర్ట్ – ప్రాణ్ జూలూరు ........................................................................................ 4


### కథలు


తెలుగింటి పెరటి – మధు బైరెడ్డి ........................................................................................ 6

మన సంగీత ప్రపంచం – గిరిధర్ తిరుమలై ........................................................................................ 8

బాలానందం ........................................................................................ 11

క్యాలెండర్ ........................................................................................ 17


### రాజ భాష


**సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల........................................................................................14**


### నవంబర్ నెల ప్రత్యేక దినములు

11 దీపావళి

15 నాగుల చవితి

25 కార్తీక పౌర్ణమి

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ పబ్లిషర్ |
|---|---|---|
| ప్రియ జూలూరు | - | శ్రీధర్ ఇమ్మడి |

## తొలిపలుకు

వాహిని పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు. మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేవి మన పండుగలు. ఆశ్వయుజ బహుళ అమావాస్య నాటి కాల రాత్రి, అంబరాన అందమైన కాంతి పుంజాలతో రంగవల్లులు దిద్దుతూ సందడి చేసే పండుగ మన దీపావళి. దీపావళి నాడు మనకు సుఖ సంపదలను ప్రసాదించే మహా లక్ష్మీ దేవిని పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం.

దీపాలతో అందంగా అలంకరించబడిన ముంగిళ్ళు, ఆనంద కోలాహలాలతో సంబరాలు జరుపుకుంటున్న ఆబాల గోపాలం, కొత్త బట్టల రెపరెపలు, పిండి వంటల ఘుమఘుమలు, బాణాసంచా చప్పుళ్ళు .... ఇలా దీపావళి సోయగాలు ఎన్నో ఎన్నెన్నో. పండుగలన్నిటిలో పిల్లలు ఆనందించే పండుగ దీపావళి. పండుగ ముందు మతాబులు, చిచ్చుబుడ్లు, తారా జువ్వలు సొంతంగా తయారుచేసే హడావిడి.... పండుగ నాడు వాటిని కాలుస్తూ స్నేహితులతో చేసే సందడి.... ఆ సందడి మధ్యలో చేసే అల్లరి.... ఇలా మనందరికీ తీపి జ్ఞాపకాలు మిగిల్చిన పండుగ దీపావళి. భూచక్రాలు వెలిగిస్తూ తీసిన పరుగులు, పక్కవాళ్ళ చిచ్చుబుడ్లు తుస్సుమంటే నవ్విన నవ్వులు, వెలిగించిన తారాజువ్వ పైకి పోయే బదులు పక్కింట్లోకి ప్రయాణం చేసినపుడు జరిగిన గొడవలు, అమ్మ చేసిన అరిసలు ఇలా ఎన్నెన్నో సంఘటనలు గుర్తొస్తున్నాయి.

మిగిలిన పండుగలన్నీ స్వదేశానికి దీటైన తీరులో మనం ఇక్కడ విదేశంలో జరుపుకోగలుగుతున్నాము. కానీ దీపావళి పండుగ మాత్రం మన సొంత వూళ్ళో జరుపుకున్న తృప్తి వేరెక్కడా రాదు అనడంలో అతిశయోక్తి లేదు. అందుకే చాలామంది ఈ సమయంలో ఇండియా ప్రయాణాలు పెట్టుకుంటారు. ఇండియాలో పండగ జరుపుకోబోతున్న వారు సరి కొత్త జ్ఞాపకాలు భద్రపరుచుకుంటూ, ఆ అవకాశం లేక నాలాగే సిడ్నీలో దీపావళి జరుపుకోబోతున్న వాహిని  పాఠకులు భద్రపరుచుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకుంటారని, మీ మధుర స్మృతులను మీ పిల్లలతో పంచుకుంటూ వారిలో ఆసక్తిని పెంపొందింప చేస్తారని ఆశిస్తున్నాము.

అలాగే తెలుగు అసోసియేషన్ సిడ్నీ వారు నవంబర్ 14వ తేదీ సాయంత్రం నిర్వహించబోతున్న దీపావళి సంబరాలకు విచ్చేసి, సభను జయప్రదం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

- మీ ప్రియ జూలూరు

### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శివ శంకర్ పెద్దిభొట్ల
0430 190 012


వైస్ ప్రెసిడెంట్: గోపాలక్రిష్ణ గటిగంటి
0433 333 585


సెక్రెటరీ: ప్రాణ్ జూలూరు
0424 168 319


ట్రెసరర్: మధు బైరెడ్డి
0425 209 397


కమిటీ మెంబర్: కృష్ణమూర్తి తూప్రాన్ - 0422 343 189


కమిటీ మెంబర్: రాంబాబు మట్టా
0435 398 440


కమిటీ మెంబర్: శ్రీనివాసరావు కూచి - 0413 362 797

### సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్: ప్రియ జూలూరు
0403 110 772


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ మాస్టర్ : శ్రీధర్ ఇమ్మడి
0400 031 546

### UIA మెంబర్స్

ప్రస్తుతం ఖాళీ

ప్రస్తుతం ఖాళీ

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

❖❖❖❖❖

Dear Respected Telugu Community Member,

On behalf of Executive Committee, I would like to wish you all a Happy and Prosperous Deepavali. On this occasion, Telugu Association, Sydney is organising a grand entertainment evening on 14th November 2015 at Durga Temple Function Hall 21 Rose Crescent Regents Park.

I am sure whilst it will be a magical evening presented by the famous playback singer and music director Vandemataram Srinivas and reputed ventriloquist Mimicry Srinivas who are coming from India to entertain all of us, our local talent would mesmerise us with their performances.

There is plenty of parking available around and dinner is included. The program will start on time by 5PM.

On other note, it has been already six weeks since the new executive committee has been formed and started setting up the operating rhythms and initiatives for the year. Whilst continue working with the initiatives started last year such as New Life Member Drive and Streamline Revenue Model, this year we are looking to adopt open and transparent operating model within executive committee and subcommittees.

I sincerely thank and welcome the below New Life Members into the Association

- Mr. Nageswara Rao Yupuri
- Mr. Nagaprasad Dhulipala
- Mr. Subbarao Emmanni
- Mr. Sai Annamaneni
- Mr. Naveen Choudari Kondabolu

Best Wishes,

Pran Juluru

Secretary - Telugu Association Inc. Sydney
E: Secretary@sydneytelugu.org
M: 0424168319

# తెలుగు అసోసియేషన్ సిడ్నీ

## Telugu Association Inc., Sydney

Telugu Association Inc.,Sydney is celebrating Deepavali Sambaralu
on 14th November,2015 at
Durga Temple Function Hall, 21 Rose Crescent Regents Park

Telugu association Inc., Sydney has specially designed
A Fun Filled Entertainment evening with Local and
Overseas artists to showcase their talent to Sydney Telugu Community

Thanks to Telugu Community for its support to Telugu Association Inc. for the past 23 years

### Star Highlights

A complete musical, ventriloquism(Talking Doll), mimicry and entertainment evening with
Delicious Dinner



Vandemataram Srinivas



Mimicry Srinivos

Venue : 21 Rose Crescent Regents Park
Time : 5PM to 10PM

Tickets : Adult/Student - $20/-
Child (below 12years) - $10/-
(Price includes complementary dinner)

For further details & tickets please contact/sms :
Siva Peddibhotla on 0430190012 or Gopal Gatiganti on 0433333585 or Pran Juluru on 0424168319
or Madhu Byreddy on 0425209397 or visit www.sydneytelugu.org

MoneyGram 50% OFF MoneyGram fee Find Out More TRAVEL MONEY Oz

Please attend this fun filled event and show your support to Telugu Community

TaxNET
Apex Dental Centre www.apexdentalcentre.com.au
Rainbow Dental Practice
INDAUS IMMIGRATION
Darbar
98.5 TELUGU VANI
PURAVANKARA PROVIDENT

# తెలుగింటి పెరటి

*రచన : మధు బైరెడ్డి*

అది ఓ సాయంసంధ్యా సమయం, చిరుజల్లులు పడుతున్న వేళ. దారిన పోయే ఓ బాటసారి, పచ్చని చెట్లతో కళకళలాడుతున్న ఓ తెలుగింటి పెరటిలోనికి తొంగి చూడగా, అతనికి కలిగిన అనుభవమే ఈ కవితా సారాంశం.



తొంగి చూడంగ తెలుగింటి పెరటిలోన
వంగి దండాలు అంటున్న ఆ చెట్లసేన

రంగురంగుల కిలకిలా రావాల ఓ పక్షి గానం
చెంగుచెంగున ఎగిరేటి ఓ చిట్టి ఉడుత
పలకరిస్తున్న పైనున్న ఆ గంగమ్మ తల్లి
పులకరిస్తున్న భూదేవి ఈ పుడమి తల్లి ||తొంగి||

మధుర ఫలాలనిచ్చు మా మంచి మామిడి
మగువ మనసును దోచే మరుమల్లె పూలు
పెరటిలో మెరిసే అందాల అరటి
ఒళ్ళంతా ముళ్ళున్నా కళ్ళకింపైన గులాబి ||తొంగి||

అడవి అందాలు మా ఇంటికొచ్చినట్లు
అందచందాలు కలబోసి ఆరేసినట్లు
మన పెరటితో బంధుత్వం పెంచుకొన్నట్లు
పేరుపేరున వాటిని మనం పలకరించినట్లు ||తొంగి||



బుడిబుడి నడకతో చిన్నారి పాప
బూరెలారగిస్తున్న ఆపాప అన్న
చిరునవ్వులు చిందిస్తున్న ఆ ఇంటి ఇల్లాలు
చిరుజల్లులు ఆస్వాదిస్తున్న శ్రీవారు ||తొంగి||

అందం, ఆనందం కలగలసిన ఆ లోగిట్లో
అంతకన్నా కావలసిందేముంది లోకంలో
తొంగి చూడంగ తెలుగింటి పెరటిలోన
వంగి దండాలు అంటున్న ఆ చెట్లసేన....






Mirch Masala
INDIAN CUISINE
Sai K Annamaneni
Shop 3, 41 The Boulevarde
Strathfield, NSW 2135
tel 02 97463889
fax 02 97465889
mob 0433 143 143
web: mirchmasalaindiancuisine.com.au
Open for Lunch and Dinner 7 days a week
Mirch Masala Indian Cuisine Signature dishes are made to delight with every bite
We deliver to Burwood, Enfield, Homebush, Homebush West,
North Strathfield, Strathfield and Strathfield South

# <u>మన సంగీత ప్రపంచం</u>

***రచన : గిరిధర్ తిరుమలై***

సిడ్నీ మహా నగరంలో ప్రతి ఏడాది ఎన్నో సంగీత కార్యక్రమాలు జరుగుతూ వుంటాయి. అందులోనూ కర్నాటక సంగీత కార్యక్రమాలు ఎన్నెన్నో జరుగుతుంటాయి.  ప్రతి సంవత్సరము ఫిబ్రవరి నెలలో మన కర్ణాటక సంగీతానికి సంబంధించిన రెండు చాలా ముఖ్యమైన కార్యక్రమాలు జరుగుతాయి. వాటిలో ఒకటి శ్రీ పురందరదాసుల వారి ఆరాధనోత్సవాలు, మరియొకటి శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు. ఒక సంవత్సరంలో ఇంచుమించు 25 కు పైగా కర్నాటక సంగీత కార్యక్రమాలు జరుగుతుంటాయి. మార్చ్ నెల నుండి డిసెంబర్ నెల వరకు ప్రతి నెలలో ప్రతి రెండవ శనివారం నాడు మరియు నాల్గవ శనివారం నాడు చెన్నై,



బెంగుళూరు, హైదరాబాదు నగరాలలో సంగీత కచేరీలు జరిగే రీతిలోనే మన సిడ్నీ నగరంలో కూడా ఇక్కడ నివసిస్తున్న కళాకారులుతోటి కచేరీలు జరుగుతాయి. మే నెలలో అన్నమయ్య జయంతి జరుగుతుంది. ఈ విధంగా జరిగే సంగీత కచేరీలు లేదా కార్యక్రమాలకు సాధారణంగా  ప్రవేశ రుసుము అంటూ ఏమీ వుండదు. పోతే మీకు తోచిన విధంగా చందా రూపంలో ఈ కార్యక్రమాలకు ఆర్థిక ప్రోత్సాహం అందించవచ్చు.

ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో లేదా అక్టోబర్ నెలలో శ్రీ స్వాతి తిరునాళ్ళు మహారాజ వారి జయంతి ఉత్సవాలు జరుగుతాయి. పురందరదాసుల వారి ఆరాధనోత్సవాలలో పురందరదాస కీర్తనలు, త్యాగరాజు వారి ఆరాధనోత్సవాలలో త్యాగరాజ కీర్తనలు, అన్నమయ్య జయంతిలో అన్నమాచార్య కీర్తనలు, స్వాతి తిరునాళ్ళు జయంతిలో స్వాతి తిరునాళ్ళు కీర్తనలు మన సిడ్నీ కళాకారులు పాడుతూ దేవర వారితో పాటుగా ఈ వాగ్గేయకారులందరికీ తమ వందనాలు సమర్పించుకుంటారు. జూన్ నెల లాంగ్ వీకెండ్ లో భారి ఎత్తున భారత దేశం నుంచి అత్యంత ప్రతిభావంత కళాకారులు మన సిడ్నీ నగరానికి వేంచేసి ఇక్కడ నివసిస్తున్న కర్నాటక సంగీత రసిక ప్రియులను తమ సంగీత సురాపానంతో వేరే లోకాలకు తీసుకుపోయి వుర్రుతలూగిస్తారు. ఈ లాంగ్ వీకెండ్ లో దాదాపు 9 కచేరీలు వరకు జరుగుతాయి. అదే విధంగా సంవత్సరానికి 2 లేదా 3 సార్లు ఇండియా నుంచి ప్రముఖ కళాకారులు వచ్చి ఇక్కడ కచేరీలు చేస్తారు. సాధారణంగా ఈ కచేరీలకు ప్రవేశ రుసుము వుంటుంది.



ఇక పోతే మన సిడ్నీ మహా నగరంలో ఎందరో కళాకారులు మరియు సంగీత పోషకులు వుండడం మనందరికీ తెలిసిన విషయమే. వీరందరూ వేదిక మీద కుర్చుని పాడలేక పోయినా వారి సంగీత జ్ఞ్యానాన్ని అందరితో పంచుకుంటున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వయసుల వారు కర్నాటక సంగీతం నేర్చుకుంటున్నారు. మన సిడ్నీలో జరిగే సంగీత కార్యక్రమాలకు అత్యంత ప్రజాదరణ లభ్యమౌతోంది. ఇండియా నుంచి విచ్చేసిన ప్రముఖ కళాకారుల కచేరీలకు ఇంచుమించు ౩౦౦ల నుండి ౮౦౦ల మంది కళా పోషకులు విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేస్తునారు.

కర్నాటక సంగీతం నేర్చుకోవటానికి చాలా ఓపిక, కృషి, పట్టుదల కావాలి. సాధనకు చాలా సమయం వెచ్చించాల్సి వస్తుంది. ఈ కష్ట నష్టాలకు ఓర్చి చాలామంది ఈ కళను నేర్చుకోవడానికి ముందుకి వస్తున్నారు. కొందరు చిన్నతనంలో నేర్చుకున్న విద్యకు పదును పెడుతుంటే మరి కొందరు మొట్ట మొదటిసారిగా ఇక్కడే విద్య నేర్చుకోవడం మొదలు పెడుతున్నారు. ఒక్క గానం మాత్రమే కాక, వయొలిన్, వీణ, మృదంగం, ఖంజీర లేదా వేణు నాదం వంటి వాయిద్యాలు కూడా గురువుల వద్ద నేర్చుకుంటున్నారు. ఈ పాశ్చాత్య సంగీత జోరులో కూడా తన అస్తిత్వాన్ని నిలుపుకొని దేశ విదేశీయులను ఆకర్షిస్తున్న ఒక మహత్తరమైన కళ మన కర్నాటక సంగీతం. ఏ విధమైన సంగీతంలో ఆ విధమైన గొప్పదనం వుంటుంది. కర్నాటక సంగీతంలో మనోధర్మం, అవధానం, వైవిధ్యం, లెక్కలు వంటి ఎన్నో క్లిష్టమైన అంశాలు ఇమిడి వున్నాయి. కర్నాటక సంగీతంలో వున్నన్ని అంశాలు



ఒక్క సూఫీ సంగీతంలో మాత్రమే వున్నాయి. ఇంత సంక్లిష్టత ఉన్నప్పటికీ కర్నాటక సంగీతాన్ని ఏంతో శ్రద్ధతో మన దేశస్తులే కాక ఆస్ట్రేలియా వాసులు కూడా నేర్చుకుంటున్నారు.        సిడ్నీలో జరిగే విధంగానే మెల్బోర్న్ మరియు బ్రిస్బేన్ నగరాలలో కూడా ఇటువంటి సంగీత కార్యక్రమాలు జరుగుతాయి. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే మన సిడ్నీ మహా నగరంలో ప్రతి యేట కనీసం 23 ప్రధాన కర్నాటక సంగీత కార్యక్రమాలు జరుగుతాయి. 1983, 2000, 2001, 2006 మరియు 2010 సంవత్సరాలకి ఒక ప్రాముఖ్యత వుంది. ఈ సంవత్సరాలలో ఒక్కొక్క కొత్త 'సభ' మొదలై ప్రతి ఏటా మహా ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు – సిడ్నీ కర్నాటక సంగీత రసికులు.

ఇంతే కాకుండా అనుభవజ్ఞులైన సంగీత పోషకులు మన యువతకి కూడా ప్రత్యేకంగా ఒక 'సభా కూటమి' ఏర్పాటు చేసి అందులో 30 సంవత్సరాల లోపలి వయసు వారికి ఒక చక్కనైనటువంటి వేదిక కల్పించి వారికి ప్రోత్సాహం అందచేస్తున్నారు. ఈ విధమైన వేదికలు యువతకి వారి కళను ప్రదర్శించడానికి, అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం కల్పించడమే కాక, విద్య నేర్చుకొని ప్రదర్శించడానికి అవకాశం లేదే అనే నిరాసకు లోను కాకుండా సహాయపడుతున్నారు. ఈ సభా వేదికలలో పాలుపంచుకోవడానికి మంచి విజ్ఞానము, అవగాహన అవసరం. చక్కని ఆరోగ్యవంతమైన పోటీ కూడా వుంటుంది. ఇందులో ఎటువంటి బిరుదులూ, సన్మానాలు, ధనాదాయం వంటి వాటికి తావు లేదు. దక్కేది ఒక్క మనః సంతుష్టి మాత్రమే. ఈ తృప్తిని మనం ఏమిచ్చి కూడా కొనలేము.  ఇటువంటి వేదికలతో పాటు మంచి సాధన ద్వారా ఈ గొప్ప కళను కాస్తో కోస్తో మన వశంలో

వుంచుకోగలము. తల్లి తండ్రులు ఇటువంటి కళలను తమ పిల్లలకు నేర్పిస్తే ఆ 'ఆస్తి' పిల్లలతో పాటు జీవితాంతం నిలిచిపోతుంది. మరి ఎవ్వరు ఆ 'ఆస్తి'ని దోచుకోలేరు కూడా!

ఒక్క సారి మీరు భక్త ప్రహ్లాద చిత్రంలోని పాట 'నారాయణ మంత్రం శ్రీమన్నారాయణ భజనం' జ్ఞప్తి తెచ్చుకోండి మరియు మన సిడ్నీ నగరంలో జరిగే కర్నాటక సంగీత కార్యక్రమాలకి హాజరుకండి - అప్పుడు మీకు కలిగే ఆనందాతిశయం – ఆ అనుభూతి అనుభవించవలసిందే కాని వివరించడానికి వీలు పడదు.

**మన తెలుగు భాష మన కర్నాటక సంగీతం ద్వారా అజరామరంగా నిలిచిపోతుంది అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.**

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలకి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని , తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.






# బాలానందం

## As a Farmer ...

One Sunday the new priest of the small town church saw that only one farmer from a nearby village had turned up for the mass. He was disappointed, for he expected a good audience and had prepared a talk accordingly. Now he was reluctant to deliver such a precious talk to a mere farmer.

"I see, you are the only listener. Should I go on with my talk? What do you say?" asked the priest.

"Well, Father, as a farmer I can tell you that if I go to my cattle-shed with a lot of fodder but find only one cow there, I feed it, nevertheless!" said the farmer.

That helped the priest to make up his mind. He went on with his long lecture.

At last when he finished and looked at the farmer, he did not find the farmer too pleased.

"How did you like my discourse?" he asked.

"Well, Father, as a farmer I can tell you that if I go to my cattle-shed with a lot of fodder and find only one cow, I do not compel the single cow to eat the whole lot!" replied the farmer as he went out.

## నిజమైన కలలు ...

సుబ్బిశెట్టి పరమ లోభి. ప్రాణం పోతున్నదన్నా పైసా దానం చేసేవాడు కాడు. అలాటి వాడికి ఒకసారి కలలో, "వంద రూపాయలు దానం చెయ్యి, వెయ్యి రూపాయలు లభిస్తాయి!" అని వినపడింది.

శెట్టి ఆ కళను నమ్మి, వంద రూపాయలతో పేదలకు సంతర్పణ చేసాడు. అతని దూరపు బంధువు ఎవరో చచ్చిపోతూ శెట్టికి వెయ్యి రూపాయలు ముట్టచెప్పాడు. కల నిజమయింది!

మరికొన్నాళ్ళకు శెట్టికి కలలో, "వెయ్యి రూపాయలు దానం చెయ్యి, పదివేలు లభిస్తాయి!" అని వినపడింది. శెట్టి ఈసారి వెయ్యి రూపాయలతో ఇంకా పెద్ద ఎత్తున దానధర్మాలు చేసాడు. ఆరోజే శెట్టి దగ్గర బంధువు చచ్చిపోయాడు. అతని పదివేల రూపాయల ఆస్తి శెట్టికి సంక్రమించింది. మళ్ళీ కల నిజమయింది.

మరి కొంత కాలానికి శెట్టి భార్యకు కలలో, "పదివేలు దానం చెయ్యి, లక్ష రూపాయలు దొరుకుతాయి!" అని వినపడింది. ఆమె శెట్టికి ఈ మాట చెప్పింది. కలలో మంచి గురి కుదిరిన శెట్టి పదివేలు పెట్టి ఊరందరికీ విందులు చేసాడు.

ఆ మర్నాడే శెట్టి ఆకస్మికంగా చచ్చి, తన ఆస్తి లక్ష రూపాయలూ తన భార్య పరం చేసి పోయాడు.

ఈ సారి కూడా కల నిజమయింది.

- **ఇంద్రగంటి నరసింహమూర్తి**





(చందమామ వారి సౌజన్యంతో...)

# రంగుల కల

❖❖❖




This is one of my first paintings. When people see my art work, I want them to visualize a village type of hut with many magnificent trees as well as wild but beautiful flowers. I used a pebble kind of effects for the gate with various colours. The sky is bright blue with white clouds to give a peaceful atmosphere feeling.

- **Pranavi Parasu**

The theme of the paintings I drew were to do with water themes. The main aspects of why I especially enjoyed these paintings as the shades of blue are very soothing. Also I enjoyed drawing these paintings mainly because they were themes that I liked.





Painting is like entering a new world which is why I like it.

- **Alekhya Immadi**


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

# సంస్కృతం నేర్చుకుందాం

## Sanskrit verse - Here, there and everywhere

*సేకరణ : నాగజ్యోతి లొల్ల*

| |
|---|
| अत्र तत्र च सर्वत्र वर्तते परमेश्वरः ।<br>अन्यत्र चापि तत्स्थानं कुत्र स्याद् यत्र नास्ति सः ॥<br><br>atra tatra ca sarvatra vartate parameśvaraḥ<br>anyatra cāpi tatsthānaṃ kutra syād yatra nāsti saḥ |
| *Here, there and everywhere exists the Supreme Lord.*<br>*His place is also elsewhere. Where would there be somewhere where He is not?* |

| Sankrit word | English Transliteration | English Translation | Telugu Translation |
|---|---|---|---|
| अत्र | atra | Here | ఇక్కడ |
| तत्र | tatra | there | అక్కడ |
| च | ca | and | మరియు |
| सर्वत्र | sarvatra | everywhere | ప్రతిచోటా |
| वर्तते | vartate | exists | ఉనికిలో |
| परमेश्वरः | parameśvaraḥ | (the) Supreme Lord. | దేవుడు. |
| तत्स्थानम् | tatsthānam | His place | అతని స్థానం |
| अपि | api | (is) also | కూడా |
| अन्यत्र | anyatra | elsewhere, | మరెక్కడో, |
| कुत्र | kutra | where | ఎక్కడ |
| स्यात् | syāt | would (there) be (a place) | ఉంటుంది (ఆ స్థలం) |
| यत्र | yatra | where | ఎక్కడ |
| सः | saḥ | he | అతను (ఉనికి) |
| नास्ति | Nāsti = na+asti | (is) not there | లేదు. |



MoneyGram.
money transfer
50% OFF SEND FEE*
for Sydney Telugu Association members.
Send directly to a bank account in India via MoneyGram® at any Travel Money Oz store.
Quote SYD04 code to receive this great offer!
*In addition to the transfer fees applicable to a transaction, a currency exchange rate set by MoneyGram or its agent will be applied. Exclusive to Travel Money Oz stores only. Not available with any other offer. Not available for cash payout transactions. Offer valid until 31 October 2015. MoneyGram and the Globe are marks of MoneyGram. All other marks are the property of their respective owners. © 2015 MoneyGram. Travel Money Currency Exchange Pty Ltd trading as Travel Money Oz. ABN 46 121 451 723. TMG66456NSW4
TRAVEL MONEY Oz
Currency exchange • Travel cards • Travel Insurance • Money transfer
1300 045 170
travelmoneyoz.com
Where are we?
George Street
399 George Street
Sydney
Town Hall
LG1, Pavilion on George
580 George Street
Sydney
Wynyard
300 George Street
Sydney
Top Ryde
Shop 4015A
Top Ryde City Shopping Centre
109 Blaxland Road, Top Ryde
Broadway
Shop G23
Broadway Shopping Centre
1 Bay Street, Glebe
Miranda
Shop 1167
Westfield Miranda
600 The Kingway, Miranda
Macquarie Centre
Shop 10, Level 1
Macquarie Shopping Centre
Cnr Herring & Waterloo Roads
North Ryde
Bondi Beach
Shop 1, 17 Hall Street
Bondi Beach
Bondi Junction
Shop 1034
500 Oxford Street
Bondi Junction
Hornsby
Shop 1044
Westfield Hornsby
236 Pacific Highway
Hornsby
Warringah Mall
Shop 404, Warringah Mall
Cnr Old Pittwater Road
& Condamine Street
Brookvale
Erina
Erina Fair Shopping Centre
Terrigal Drive, Erina
Macarthur Square
Shop L01
C031 Macarthur Square
Corner Gilchrist Drive & Kellicar Road
Campbelltown
Narellan
Shop 103, Narellan Town Centre
326 Camden Valley Way
Narellan
Shellharbour
Shop 49A, Stockland Mall
Lake Entrance Road
Shellharbour
Wollongong
Shop LG W04K
Wollongong Central Shopping Centre
West Building
200 Crown Street, Wollongong
Bankstown
Centro Bankstown
12-41 North Terrace
Bankstown
Blacktown
Shop 1055
Westpoint Shopping Centre
17 Patrich Street, Blacktown
Liverpool
Shop 1075
Westfield Liverpool
Macquarie Street
Liverpool
Mt Druitt
Shop 18, Cnr Carlisle Avenue
& Luxford Road
Mt Druitt
Penrith
Shop 52
Penrith Plaza
585 High Street
Penrith
Find more stores at
travelmoneyoz.com/stores
1300 045 170
travelmoneyoz.com


Rainbow
Dental Practice
• GAP FREE Check Up & Clean
• $99 Check Up & Clean for Kids below 12 years
02 8021 5285
Open 7days
Dr. Shalini Sunkara
Our Extensive Services
Children's Dental
Cosmetic Dental
Crowns / Veneers
Dentures
Extractions (Wisdom tooth)
Implants
Teeth Whitening
Emergencies
Our advanced techniques and materials can make a real difference.
Bulk Billed Dental*
Upto $1000 over 2 years Under the Child Dental Benefits Schedule
Rainbow Dental Practice
Shop 5 / 7 Murray Rose Avenue
Sydney Olympic Park, NSW – 2127
M: 02 8021 5285, E: info@rainbowdental.com.au
W: www.rainbowdental.com.au



# తెలుగు అసోసియేషన్ సిడ్నీ

www.Sydneytelugu.org
ABN: 56 303 933 034

దృక్ సిద్ధాంత, చిత్ర పక్ష అయనాంశను అనుసరించి గుణించబడినది| తిథి, నక్షత్రముల అంత్యకాలము మరియు వర్జ్యం AEDTలో ప్రకటించబడినది||

## నవంబర్ 2015

శ్రీ మన్మథ ఆశ్వీజ బ చవితి నుండి కార్తీక బ చవితి

**పంచాంగ కర్తలు:** శ్రీ నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) మరియు శ్రీ కర్ర భాస్కర శర్మ (మెల్‌బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>రాహుకాలం 16:30 - 18:30 | **1** ఆశ్వీజం<br>బహుళ పంచమి 10:35<br>ఆరుద్ర 21:17<br>వర్జ్యం 5:46 నుండి 7:22 | **8**<br>బహుళ ద్వాదశి 21:54<br>ఉత్తర 10:35<br>వర్జ్యం 20: 3 నుండి 21:51 | **15**<br>శుక్ల తదియ<br>7:46 జేష్ఠ 0:15<br>వర్జ్యం 23:27 నుండి 1: 7 | **22**<br>శుక్ల దశమి 0:19 ఏకాదశి<br>21:4 ఉత్తరాభాద్రా 19:57<br>వర్జ్యం 6:44 నుండి 8:12 | **29**<br>బహుళ తదియ 3:22<br>ఆరుద్ర 7: 1<br>వర్జ్యం 19: 1 నుండి 20:37 |
| **సోమ**<br>రాహుకాలం 7:30 - 9:30 | **2**<br>బహుళ షష్ఠి 10:13<br>పునర్వాసు 21:53<br>వర్జ్యం 9:35 నుండి 11:13 | **9**<br>బహుళ త్రయోదశి పూర్తి<br>హస్త 13:38<br>వర్జ్యం 22:35 నుండి 0:22 | **16**<br>శుక్ల చవితి 7:55<br>మూల 1: 7<br>వర్జ్యం 10:54 నుండి 12:31 | **23**<br>శుక్ల ద్వాదశి 18:46<br>రేవతి 17:51<br>వర్జ్యం 6:54 నుండి 8:22 | **30**<br>బహుళ చవితి 2:40<br>పునర్వాసు 7: 1<br>వర్జ్యం 15:17 నుండి 16:56 |
| **మంగళ**<br>రాహుకాలం 15:00 - 16:30 | **3**<br>బహుళ సప్తమి 10:41<br>పుష్యమి 23:19<br>వర్జ్యం 6:22 నుండి 8: 3 | **10**<br>బహుళ త్రయోదశి 0:30<br>చిత్త 16:28<br>వర్జ్యం 22:41 నుండి 0:27 | **17**<br>శుక్ల పంచమి 7:42<br>పూర్వషాడా 1:34<br>వర్జ్యం 9:37 నుండి 11:14 | **24**<br>శుక్ల త్రయోదశి 15:41<br>అశ్విని 15:29<br>వర్జ్యం 11:53 నుండి 13:19 | **పండుగలు**<br>11 — దీపావళి<br>15 — నాగుల చవితి<br>25 — కార్తీక పూర్ణిమ |
| **బుధ**<br>రాహుకాలం 12:00 - 13:30 | **4**<br>బహుళ అష్టమి 12: 0<br>ఆశ్లేష పూర్తి<br>వర్జ్యం 13:20 నుండి 15: 5 | **11**<br>బహుళ చతుర్దశి 2:49<br>స్వాతి 19: 4 వర్జ్యం లేదు | **18**<br>శుక్ల షష్ఠి 7: 6<br>ఉత్తారాషాడా 1:45<br>వర్జ్యం 5:41 నుండి 7:16 | **25**<br>శుక్ల చతుర్దశి 12:36<br>భరణి 13: 7<br>వర్జ్యం 0: 8 నుండి 1:35 | **సిడ్నీ**<br>తేది సూ.ఉ సూ.అ<br>1 5:54 19:22<br>8 5:48 19:29<br>15 5:43 19:36<br>22 5:39 19:42<br>29 5:37 19:49 |
| **గురు**<br>రాహుకాలం 13:30 - 15:00 | **5**<br>బహుళ నవమి 14: 4<br>ఆశ్లేష 1:36<br>వర్జ్యం 14:56 నుండి 16:43 | ● **12** కార్తీకం<br>బహుళ అమావాస్య 4:41<br>విశాఖ 21:11<br>వర్జ్యం 1:10 నుండి 2:54 | **19**<br>శుక్ల సప్తమి 6: 7<br>శ్రవణం 1:23<br>వర్జ్యం 5:16 నుండి 6:49 | ● **26**<br>శుక్ల పూర్ణిమ 9:40<br>కృతిక 11: 0<br>వర్జ్యం 0: 3 నుండి 1:31 | **మెల్‌బోర్న్**<br>తేది సూ.ఉ సూ.అ<br>1 6:13 19:54<br>8 6:05 20:01<br>15 5:59 20:09<br>22 5:55 20:17<br>29 5:52 20:24 |
| **శుక్ర**<br>రాహుకాలం 10:30 - 12:00 | **6**<br>బహుళ దశమి 16:27<br>మఖ 4:17<br>వర్జ్యం 13:18 నుండి 15: 6 | **13**<br>శుక్ల పాడ్యమి 6: 9<br>అనూరాధ 22:52<br>వర్జ్యం 1:28 నుండి 3:10 | **20**<br>శుక్ల అష్టమి 4:36 ధనిష్ఠ<br>0:37 శతభిష 23:31<br>వర్జ్యం 7:29 నుండి 9: 1 | **27**<br>బహుళ పాడ్యమి 7: 7<br>రోహిణి 9: 6 వర్జ్యం 1:44<br>నుండి 3:13 వర్జ్యం 14:22<br>నుండి 15:53 | |
| **శని**<br>రాహుకాలం 09:00 - 10:30 | **7**<br>బహుళ ఏకాదశి 19:10<br>పుబ్బ 7:19<br>వర్జ్యం 15:30 నుండి 17:19 | **14**<br>శుక్ల విదియ 7:13<br>జేష్ఠ పూర్తి<br>వర్జ్యం 4:47 నుండి 6:29 | **21**<br>శుక్ల నవమి 2:42<br>పూర్వభాద్రా 21:55<br>వర్జ్యం 5:30 నుండి 6:59 | **28**<br>బహుళ విదియ<br>4:54 మృగశిర 7:41<br>వర్జ్యం 15:51 నుండి 17:24 | |

నమశ్శివాభ్యాం నవయౌవనాభ్యాం పరస్పరాశ్లిష్ట వపుర్ధరాభ్యామ్ |
నగేంద్రకన్యా వృషకేతనాభ్యాం నమో నమశ్శంకర పార్వతీభ్యామ్ ||







New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000

